
Biblical Foundations For Freedom
Releasing God's Life-changing Truth To A New Generation

ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయ

# “ఆందోళనలను” అధిగమించుట

## సమాధానము వెదుకుట = దేవుని కనుగొనుట




Rev. Paul Bucknell U.S.A.

# కృప మరియు కరుణ

THE GODLY MAN

When God touches a man's life

దేవుడు

ఒక వ్యక్తిని తాకినప్పుడు అతడు

దైవ జనుడు

## విషయసూచిక


కృప మరియు కరుణ

కష్ట సమయాలలో దేవుని కృప - యోసేపు యొక్క జీవితం

కృప ద్వారా క్షమాపణ - యోసేపు మరియు అతని సహోదరులు

కృపా మరియు దేవుని ప్రజలు

నూతన నిబంధనలో 'కృప' పై అధ్యయనం

పాత నిబంధనలో 'కృప' పై అధ్యయనం

కృప ; దేవుని మంచి ఈవులను గూర్చి అధ్యయనం

వెల్లడి పరిచే కృప

కృప మరియు సంతోషము

దేవుని కృపచే నింపబడినవారి సాక్ష్యములు



రచయిత :

రెవ. పాల్ బక్‌నెల్ USA

అనువాదకులు :

పాస్టర్ జి. స్టీఫెన్ పాల్‌సెన్

విజయనగరం

# కృప మరియు కరుణ

ఈ లోకములో దైవజనులు తమ జీవితాల్ని కాపాడుకొనడానికి దేవుని కృప ఎంతో అవసరము. దేవుని కృపలోనే దైవజనులు బలముగా స్థిరపరచబడుదురు. దేవుని మహిమ సత్యాలను అంగీకరించి దేవుని బిడ్డగా మార్పు చెందినవారు మాత్రమే ఆయన దైవత్వాన్ని అధికంగా ప్రకటించెదరు. దేవుడు కృపా సత్య సంపూర్ణుడు. యేసుక్రీస్తు జీవితంలోని ప్రతీ ఘట్టంలో ఆయన మంచితనాన్ని మనము ఎరుగుదుము. మనము దేవుని కృపను ఎక్కువగా అర్థం చేసుకొనటానికి లేఖనములలోని ఆశ్చర్యకరమైన సంగతులు సహాయపడుతున్నాయి.

## కృప యొక్క ముఖ్య నిర్వచనము

### "అర్హత లేని జీవితాలకు అర్హతను కలిగించేదే కృప"

"ఆకాశమందు ఆసీనుడైనవాడా నీ తట్టు నా కన్నులెత్తుచున్నాను. దాసుల కన్నులు తమ యజమానుని చేతి తట్టును, దాసి కన్నులు తన యజమానురాలి చేతి తట్టును చూచునట్లు మన దేవుడైన యెహోవా మనలను కరుణించు వరకు మన కన్నులు ఆయన తట్టు చూచుచున్నవి" ( కీర్తన 123 : 1-3).

**కృపను గూర్చి ధ్యానించుటలో ఉద్దేశ్యము :**

- ✣ సాధ్యమైనంత వరకు మనము దేవునికి మహిమను తీసుకుని రావాలి.
- ✣ సంతోషముతో ఇతరులకు సేవ చేయాలి
- ✣ గర్వమునకు, అహంకారమునకు దూరముగా ఉండాలి.
- ✣ దేవుని సేవ చేయుట యందు - అధిక సంతోషమును అనుభవించాలి.

# కష్టసమయంలో దేవుని కృప

## యోసేపు జీవితం ద్వారా



ఎడారి గుండా ప్రయాణం

నిరుత్సాహ పరిస్థితులు ఎదురు కానంతవరకు మనము బాగున్నామని, కష్టం వచ్చినపుడు దేవుడు మనలను వదలేసాడని భావిస్తాం. దేవుడు ఎన్నడు మిమ్మును ఎడబాయనని అని వాగ్దానం చేసెను. అది నిజం కానీ ఆయన పిల్లలు కష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు మనము సందేహిస్తాం. "దేవుడు కరుణ గలవాడైతే ఆయన పిలల్లను ఎందుకు కష్టాలోకి నెట్టుతాడు? మనము మానవరీత్యా ఈ విషయమై ఆలోచిస్తాం గానీ దేవుని కృపను గూర్చి మనం చర్చించవలసిన అవసరం ఉంది.

కృప మనకు అద్భుతమైన సంతృప్తిని కలిగిస్తుంది. శ్రమల గుండా మనం ప్రయాణం చేసినపుడు దేవుడు మన హృదయ పరిస్థితిని కోరికలను పరిశోధించును. ఈ శ్రమలు మనలను పరీక్షించి గర్వంలేని వారుగాను నిర్మలులుగాను చేస్తాయి. దీనినే పరీక్షా సమయం అని అంటారు. దీనినే దేవుడు యేసేపుకు నేర్పించెను.

"వారికంటే ముందుగా ఆయన యొకని పంపెను. యోసేపు దాసుడిగా అమ్మబడెను. అతడు చెప్పిన సంగతులు నెరవేరువరకు యెహోవా వాక్కు **అతనిని పరిశోధించుచుండెను**" (కీర్తన 105 : 17, 19).

"యెహోవా వాక్కు అతనిని పరిశోధించెను" అనే మాటను బట్టి యోసేపు జీవితంలోని లోపాలు సరిచేయబడ్డాయి. అతని జీవితంలో అనేకమార్లు అవమానములు ఎదుర్కొన్నాడు. అన్యాయమే పొందుకున్నాడు. దేవుడు తన్ను ప్రేమించువారిని శిక్షిస్తాడనే సత్యంను మనము గ్రహించాలి. విస్తారమైన శోధన, బాధ సమయాలలో దేవుని కృప అమితంగా క్రుమ్మరించబడుతుంది.

మన దేవుడు తన ప్రజలు పరిశుద్ధులుగా ఉండాలని కోరుకొనునని ఎరుగుదుము. తన ప్రజలు ఫలించాలని దేవుడు నిత్యం ఆకాంక్షించును. మనము దేవుని కన్నా సుఖవంతమైన జీవితంనే ఎక్కువగా ఇష్టపతాం. అయితే దేవుడు తన ప్రేమను మన జీవితాలపై ప్రకాశింపచేయాలని కోరుచున్నాడు.

శ్రేష్ఠమైన ప్రతి యీవియు, సంపూర్ణమైన ప్రతీ వరమును పరసంబంధమైనదై జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును. ఆయన యందు ఏ చంచలత్వమైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు (యాకోబు 1:17)

దేవునికి సమీపంగా మనము ఉండునట్లు ఆయన మనలను కష్టాలలో నడిపించును. దేవుని స్తుతించునట్లుగా మన హృదయంలను ఆనందంతో నింపును. ఆయనను మహిమపరిచే విధంగా మనలను తన ప్రేమతో నింపును.

నిజానికి యోసేపు సరియైన నిర్ణయాలు దేవుని విధేయుడై తీసుకొనుట వలన బంధించబడ్డాడు. దేవుడు తన కొరకు, తన ప్రజలందరికొరకు గొప్ప ప్రణాళికను యోసేపు ద్వారా సిద్ధపరిచెను. మన ఎడల దేవునికి ఉన్న ప్రేమ మారదు. ఆయన కృప మన యెడల ఎంత హెచ్చుగా ఉన్నదో తెలుసుకొనుటకు మనకు విశ్వాసముతో కూడిన నేత్రాలు కావాలి. తన తండ్రియైన యాకోబు మరణించిన తరువాత తన సహోదరుల ఎడల అతను చూపిన కరుణ కృపకు ఉదాహరణ.

> దేవుడు అకారణంగా శిక్షించే వాడు కాదు. మనం బాధపడితే ఆనందించడు ఒంటరి సమయంలో, బాధలలో, శ్రమలలో ఆయనను సమీపించినపుడు నీవు ఊహించని ఆనందాన్ని ఇచ్చును. మన వేదనలలో ఆయన తన మంచితనాన్ని బయలుపరచును. మన ద్వారా ఆయన తన మహోన్నతమైన ప్రేమను బయలుపరచడానికి ఇష్టపడును. గాఢంధకారములో ఆశ్చర్యకరమైన వెలుగును ప్రకాశింపజేసి బలపరుచును.

# కృప ద్వారా క్షమాపణ

## యేసేపు మరియు అతని సహోదరులు

### ఆది 50 : 15-26

నిజమైన క్షమాపణ అంటే గతంలో జరిగిన విషయాలను సంపూర్తిగా మరచిపోవడం అని మనము ఎరుగుదుము. ఇది సాధ్యమా? కొందరు ఇది అసాధ్యమని అంటారు.

**యేసేపు జీవితంలో మనం చూచినట్లయితే 4 విధాలైన క్షమాపణను గ్రహించవచ్చు.**

| | |
|---|---|
| ఎ. **ఉచిత క్షమాపణ : ( 15-17)**<br>మొదటిగా పగతీర్చుకొనుట దేవుని పని అని నీవు గ్రహించాలి. ( రోమా 12:19, 1 థెస్స 5:15, 1 పేతురు 4:19)<br>ప్రశ్న : నిన్ను క్షమించమని అడగకుండా నీ వెవరినైనా క్షమించావా? | ఆది 50 : 15-17<br>యేసేపు సహోదరులు తమ తండ్రి మృతి పొందుటచూచి-ఒకవేళ యేసేపు మనయందు పగపట్టి మనమతనికి చేసిన కీడంతటి చొప్పున మనకు నిశ్చయముగా కీడు జరిగించుననుకొని యేసేపునకు ఈలాగు వర్తమానమంపిరి - నీ తండ్రి తాను చావక మునుపు ఆజ్ఞాపించినదేమనగా మీరు యేసేపుతో నీ సోదరులు నీకు కీడు చేసిరి గనుక దయచేసి వారి అపరాధమును వారి పాపమును క్షమించుమని అతనితో చెప్పుడనెను. కాబట్టి దయచేసి నీ తండ్రి దేవుని దాసుల అపరాధము క్షమించుమనిరి. వారు యేసేపుతో ఈలాగు మాటలాడుచుండగా అతడు ఏడ్చెను. |
| బి. **సంపూర్ణ క్షమాపణ ( 18-20)**<br>రెండవదిగా మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవి.<br>ప్రశ్న : నీవసివరినైనా సంపూర్తిగా క్షమించావా? | ఆది 50 : 18-21<br>మరియు అతని సహోదరులు పోయి అతని ఎదుట సాగిలపడి - ఇదిగో మేము నీకు దాసులమని చెప్పగా యేసేపు - భయపడకుడి, నేను దేవుని స్థానమందున్నానా? మీరు నాకు కీడు చేయ నుద్దేశించితిరి గానీ నేటి దినమున జరుగుచున్నట్లు, అనగా బహు ప్రజలను బ్రతికించునట్లుగా అది మేలుకే దేవుడు ఉద్దేశించెను. కాబట్టి భయపడకుడి నేను మిమ్మును మీ పిల్లలను పోషించెదమని చెప్పి వారిని ఆదరించి వారితో ప్రీతిగా మాటలాడెను. |
| సి. **స్నేహ పూర్వకంగా క్షమించుట (21)**<br>మూడవదిగా మీ శత్రువుల యెడల దయచూపుడి. ( లూకా 6:27 "మిమ్మును ద్వేషించువారికి మేలు చేయుడి"<br>ప్రశ్న : మిమ్మల్ని బాధ పెట్టిన వారి పట్ల మీరెప్పుడైన దయచూపారా? | ఆది 50 : 21<br>కాబట్టి భయపడకుడి, నేను మిమ్మును మీ పిల్లలను పోషించెదమని చెప్పి వారిని ఆదరించి వారితో ప్రీతిగా మాటలాడెదను. |
| డి. **మరచిపోయే క్షమాపణ (22-26)**<br>నాలగవదిగా తనను బాధించి వేధించిన వారిని నమ్మకపోవటం.<br>ప్రశ్నలు :నీవు క్షమించినవారికి నీ వెప్పుడైనా బాధ్యతలు అప్పగించావా?<br>కొందరు క్షమించునట్లు నటిస్తారు. గానీ నిజంగా క్షమించరు, వారిని నిజంగా నమ్మరు. | ఆది 50 : 22-26<br>యేసేపు అతని తండ్రి కుటుంబవారును ఐగుప్తులో నివసించిరి యేసేపు నూట పది సంవత్సరములు బ్రతికెను. యేసేపు ఎఫ్రాయిము యొక్క మూడవ తరం పిల్లలను చూచెను. మరియు మనష్షే కుమారుడైన మాకీరునకు కుమారులు పుట్టి యేసేపు ఒడిలో ఉంచబడిరి. యేసేపు తన సహోదులను చూచి - నేను చనిపోవుచున్నాను. దేవుడు నిశ్చయముగా మిమ్ములను చూడవచ్చి ఈ దేశంలో నుండి తాను అబ్రహాము ఇస్సాకు యాకోబులతో ప్రమాణం చేసి ఇచ్చిన దేశమునకు మిమ్మును తీసుకొని పోవునని చెప్పెను. మరియు యోసేపు దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చును; అప్పుడు మీరు నా ఎముకలను ఇక్కడ నుండి తీసుకొని పోవలెనని చెప్పి ఇశ్రాయేలు కుమారుల చేత ప్రమాణము చేయించుకొనెను. యోసేపు నూద పది సంవత్సరంలవాడై మృతి పొందెను. వారు సుగుంధ ద్రవ్యములతో అతని శవమును సిద్ధ పరచి ఐగుప్తు దేశమందు ఒక పెట్టెలో ఉంచిరి. |

**సారాంశము :**

దేవుడు తాను మెచ్చుకొనదగిన మార్గంలో యేసేపును నడిపించడానికి కారణం అతనిలో ఉన్న క్షమాగుణం.

సాతానుడు నేరములు మోపువాడు. అతడు ఎందుక ఇతరులను క్షమించాలని బోధిస్తాడు. నీవు క్షమించకపోయినను క్షమించినట్లుగా భావించే మనస్సు కలిగిస్తుంది. కనుక నీ ఆత్మీయ జీవితం జాగ్రత్త!

# కృప మరియు దేవుని ప్రజలు

## కీర్తన 106

### ఉపోద్ఘాతము

| | | | |
|---|---|---|---|
| ఎ. | స్తుతించుట | : | ఆయన మహో కృపను బట్టి దేవుని స్తుతించుట ( 106 : 1-3) |
| బి. | వెదకుట | : | దేవుని కృపా మహోత్మ్యమును వెదకుట ( కీర్త 106 : 4-5) |
| సి. | వివరించుట | : | జీవమునకు మించిన దేవుని కృపను వివరించుట ( కీర్త 106 : 6-46) |
| డి. | పిలచుట | : | దేవుని కృపామహాత్మ్యమును ఆహ్వానించుట ( కీర్త 106 : 47,48) |

106వ కీర్తనలో దేవుని యొక్క కృపామహిమ అద్భుతముగా వర్ణించబడెను. తన ప్రజల పట్ల దేవుడు చూపిన కృపను గూర్చి వివరింపబడెను. ఇశ్రాయేలీయుల పాపులు, అవిధేయులు, త్రోవతప్పినవారు, లోబడనొల్లని ప్రజలు అయినప్పటికీ ఆయన కృప వారి పట్ల కనపరిచెను. దేవుని వెలుగు ప్రకాశత నుండి దూరమైన క్రైస్తవులు మార్పును పొందుటే గొప్ప సంగతి. పాపము విషయమై అజాగ్రత్తగా ఉంటే దేవుని మెప్పు పొందలేము. దేవుని కృపాబాహుళ్యంలో ఇశ్రాయేలీయులు ఏ విధంగా ముందుకు సాగిరో 106వ కీర్తనలో చెప్పబడినది. వారి నడవడిక సరిగా లేదు. వారి అతిక్రమాలు వారి మార్గాలను బురదలోను, రాళ్లతోను కప్పివేశాయి. కానీ మన పాపాలను అధిగమించుట ద్వారా దేవుని మహిమ ప్రకాశము అధికంగా ప్రకాశించబడును. ఈ సమయమే సరైన నిర్ణయంను తీసుకొనుము.

## ఎ. ఆయన మహో కృపను బట్టి దేవుని స్తుతించుట : ( కీర్తన 106 : 1-3)

1. యెహోవాను స్తుతించుడి యెహోవా దయాళుడు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఆయన కృప నిత్యముండును
2. యెహోవా పరాక్రమ కార్యములను ఎవడు వర్ణింపగలడు? ఆయన కీర్తి అంతటిని ఎవడు ప్రకటింపగలడు?
3. న్యాయము ననుసరించువారు ఎల్లవేళల నీతిననుసరించి నడుచుకొనువారు ధన్యులు ( కీర్తన 106 : 1-3)

దేవుని స్తుతించడానికి ! మానవుని సృష్టించెను. ఆయన దయాళుత్వమునకై దేవుని స్తుతించాలి. దేవుని ప్రేమకనికరాల ద్వారా చేయబడిన నిబంధనే కృప. దేవుని కృపను అనుభవించుడానికి మనము అనర్హులము. ఇదే విషయాన్ని పౌలు ఎఫెసీ 3 : 20లో చెప్పెను. "మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటి కంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి, క్రీస్తు యేసు మూలముగా సంఘంలో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక ఆమెన్.

కృప సహజసిద్ధముగా వచ్చేది కాదు, ఆయన కృప లేకుండా కనికరం చూపలేము. కనికరమునకు బదులుగా కష్టలు, పగలు మరియు చేదు అనుభవాలను పొందుతాము. ఇశ్రాయేలీయులు వెనుకకు తిరిగిన పరిస్థితులలో కూడా దేవుడు అద్భుతమైన, శక్తివంతమైన కార్యాలు జరిగించెను. దేవుడు తన ప్రజలను నీతిమంతులుగా విశ్వాసమందు స్థిరులుగా దేవుని దయాళుత్వంను అనుసరించేవారిగా చేసెను.

## బి. దేవుని కృపామహాత్మ్యమును వెదకుట ( కీర్త 106 : 4-5)

4. యెహోవా, నీవు ఏర్పరచుకొనినవారి క్షేమము నేను చూచుచు నీ జనులకు కలుగు సంతోషమును బట్టి నేను సంతోషించుచు.
5. నీ స్వాస్థ్యమైనవారితో కూడి కొనియాడునట్లు నీ ప్రజలయందు నీకున్న దయా చొప్పున నన్ను జ్ఞాపకమునకు తెచ్చుకొనుము. నన్ను దర్శనమిచ్చి రక్షించుము.

కీర్తనాకారుడు దేవుని దయాళుత్వమును కొనియాడుతూ తనను తన ప్రజలను జ్ఞాపకము చేసుకొనుమని ప్రార్థించెను. ఒక వ్యక్తిని దేవుడు ఎన్నుకొనినప్పుడు ఆయన మహో కృపను తెలుసుకొనే సామర్థ్యంను అనుగ్రహించెను. దేవుని విమోచన ప్రణాళికలో ఉన్నప్పుడు మాత్రమే మనం ఆనందించగలం.

ఇశ్రాయేలీయులు లోబడనొల్లని ప్రజలు అయినప్పటికీ వారిపట్ల దేవుడు గొప్ప ఆశ్చర్యకార్యములు జరిగించెను. మన ప్రార్థన అవసరతలలు ఈ లోకములో బ్రతకడానికి ఉపయోగపడతాయి కానీ దేవుడు తన మహోకృపను మనమీద క్రుమ్మరించడానికి ఇష్టపడుచున్నాడు. దేవుని ప్రణాళిక చొప్పును మనము జీవించడానికి ఆయన చేసిన పనియై యున్నాము. (ఎఫెసీ 2:10)

ఈ కీర్తనాకారుని వలె ప్రతీ దైవజనుడు ప్రతి ఒక్కరు దేవుని బిడ్డలుగా మారునట్లు ప్రార్థించాలి. దావీదు ఈ లోకములో ప్రభువు కొరకే జీవించెను.

## సి. జీవమునకు మించిన దేవుని కృపను వివరించుట ( కీర్తన 106 : 6-46)



క్షమించుట

6. మా పితరుల వలెనే మేము పాపము చేసితిమి. దోషము కట్టుకుని భక్తిహీనులమైతిమి|
7. ఐగుప్తులో మా పితరులు నీ అద్భుతమును గ్రహింపకయుండిరి. నీ కృపాబాహుళ్యమును జ్ఞాపకమునకు తెచ్చుకొనకయుండిరి. సముద్రము నొద్ద ఎర్ర సముద్రం నొద్ద వారు తిరుగుబాటు చేసిరి.
8. అయినను తమ మహా పరాక్రమమును ప్రసిద్ధిచేయుటకై ఆయన తన నామమునుబట్టి వారిని రక్షించెను. కీర్తనాకారుడు ఈ మొదటి కొన్ని వచనాలలో దేవుడు ఏమి చేసాడు, ఏమి చేస్తున్నాడు అనే అంశం మీద సమయాన్ని తీసుకుని ధ్యానించాడు. చాలా మంది క్రైస్తవులు వారి జీవితాలను గురించి తప్పుగా ఆలోచిస్తారు. దేవుడు వారికొరకు ఏమి చేశాడు ఎంతగా వారిని క్షమించాడోనని ఆలోచించడానికి సమయాన్ని కేటాయించరు.

దేవుడు గొప్ప కార్యాలు వారిపట్ల జరిగించపోతే మనలను దేవుడు క్షమించలేదని భావిస్తారు. దానికి కారణం దైవ భక్తి, దైవానందం అనే అనుభవాలు ఎక్కువగా నిలవకపోవడం. 6వ వచనంలో పశ్చాత్తాపంను గమనించగలం. " మా పితరులవలె మేము పాపము చేసితిమి. దోషములు కట్టుకుని భక్తి హీనులమైతిమి.

### 1. మా పితరులవలె పాపము చేసితిమి.

ఈ మాటలు వారి లోకానుసార స్థితిని తెలియజేస్తున్నాయి. వారి పితరులవలె వారును చంచలమైన మార్గాలలో నడచిరి. దేవునికంటే మానవులను ఎక్కువగా అనుసరించారు. " ఈ లోకము అయస్కాంతంవలె వారి జీవితాలను ఆకర్షించి వారి హృదయాలను కప్పేసింది. వారి హృదయాలు మారకుండా, పరలోకానికి వెళ్ళకుండా చేసింది".

### 2. దోషములను కట్టుకుంటిమి

మనము దేవునికి అవిధేయులమై ఆయన మార్గంలకు వ్యతిరేకంగా జీవిస్తున్నాము. మార్పు చెందవలసిన దేవుని ప్రజలు లోకస్థులవలె "వారేమీ చేయలేరు " "ప్రతి ఒక్కరు అది చేయగలరు" అనే మాటలు వాడతారు.

| అప్పుడు | ఇప్పుడు |
|---|---|
| వారు దేవునికి వ్యతిరేకముగా ఎంత దూరంగా జీవించుచున్నారో వారు దోషములను ఒప్పుకొనుటనుబట్టి తెలియుచున్నది. | ఇశ్రాయేలీయులు చేసిన భయంకరమైన పనులను బట్టి దిగ్భ్రాంతి చెందుతాము కానీ మనము అటువంటి పనులు చేయుటకు సిగ్గు పడుతున్నామా? మన పితరులు చేసిన దోషంతో ఏకీభవించంగాక మనము వారివలె నడుచుచున్నాము కదా? |
| • ఎర్రసముద్రం నొద్ద వారు తిరుగుబాటు చేసిరి (7) | దేవుని నడిపింపును మనము అనుమానిస్తున్నామా? |
| • ఆయన ఆలోచన కొరకు కనిపెట్టు కొనకపోయిరి (13) | ప్రతిదినము మనము చేయుచున్న పనులలో ఆయన ఆలోచనల కొరకు కనిపెట్టుచున్నామా? |
| • వారు మోషేయందు అసూయపడిరి (16) | వారివలె ప్రవర్తించకుండా ఉండటానికి మనము ప్రయాసపడుచున్నామా? |
| • హోరేబులో వారు దూడను చేయించుకొనిరి (19) | విగ్రహారాధన చేయకుండా దేవుని అధికంగా సేవించుచున్నామా? |
| • వారు రమ్యమైన దేశమును నిరాకరించిరి | పరలోకము కంటే ఈ లోకాన్ని ఎక్కువగా ప్రేమించకుండా ఉండగలుగుచున్నామా? |
| • వారు తాను గుడారములలో సణుగుకొనిరి ( 25) | దేవుడు మాకు ఏమి చేశాడు అని సణగకుండా ఉండగలుగుచున్నామా? |
| • వారు బయల్పెయోరును హత్తుకొని (28) | అశ్లీల సాహిత్యం, జారత్వం మరియు కాముకత్వం అనే దురాశలకు దూరముగా ఉండగలుగుచున్నామా? |
| • మెరీబా జలముల యొద్ద వారు ఆయనకు కోపము పుట్టించిరి (32) | దేవుని విశ్వాస్యతను ముర్ఖముగా ప్రశ్నించకుండా ఉంటున్నామా? |
| • వారు అతని ఆత్మమీద తిరుగుబాటు చేయగా (33) | దేవుని సహనమును, యథార్థతను అంగీకరించగలుగుచున్నామా? |
| • మరియు వారు తమ కుమారులను తమ కుమార్తెలను దయ్యములకు | గర్భంలోనే శిశువును చంపుచున్నామా? లోకము సూచనల మేరకు మన పిల్లలను దయ్యంలకు అప్పగించుచున్నామా? |

మనము వారికంటే మంచివారమనుకుంటే పొరపాటే. నిజానికి మనము గొప్ప దోషశిక్షను పొందవలసినవారము. ఏ బేధము లేదు ఇశ్రాయేలీయులపై రగులుకొనిన దేవుని కోపము మనపైన రగులుకొనును. దేవుని నుండి, విశ్వాసము నుండి మరల్చబడుట లేదా దారి తొలగుటే దోషము. నీతిమత్వం అనగా నిష్కాపట్యము. మనము దేవుని ప్రజలను ఆయన ప్రజలుగా గుర్తించము గానీ లోకస్థులుగా పరిగణిస్తాము.

కీర్తనాకారుడు వారి పాపములను, దోషములను ఒప్పుకొనుచు మంచిపని చేసెను. దేవుడు తన కృపను బయల్పరచడానికి ఇటువంటి వారినే ఎన్నుకొనును. దైవికమైన వారవలె, కీర్తనాకారుని వలే దేవుని వెంబడించి అనేకుల దోషంల కొరకు ప్రార్థిద్దాము.

**3. భక్తిహీనులవలె ప్రవర్తించితిమి.**

వారు దేవుని విధానాల నుండి తొలగిపోవుట ద్వారా ఇశ్రాయేలు దేశమే లోకము తట్టు మరల్చబడింది. వారి నాశనము సమాజం అంతటి మీద ప్రభావం చూపింది. వారు నడవడిలో వ్యభిచరించినవారైరి. అక్రమ సంతానమును కనిరి. అట్టి పరిస్థితుల వలన సమాజము చెడిపోయెను. కీర్తనాకారడు ఇటువంటి కార్యంలను ఘోరమైన దోషంలుగా ఎంచెను. ఈ సమాజము ఈ భక్తి హీనతను, దోషంలను తేలికగా చూస్తున్నది.

బి. సారాంశము : దేవుని నియముల ప్రకారము కాక ఈ లోకస్థులవలె వారు జీవించిరి. ఇటువంటి జీవన విధానాన్ని కీర్తనాకారుడు ఇష్టపడుటలేదు. చివరిగా దావీదు వారిని దీవించుమని దేవుని వేడుకొనెను.

| | |
|---|---|
| వారి పేవారి చేతిలో నుండి వారిని రక్షించెను. శత్రువుల చేతిలోనుండి వారిని విమోచించెను (10) | నశించిపోవుచున్న వారిని దేవుడు రక్షించెను. వారి శత్రువుల చేతిలోనుండి వారిని విడిపించెను. |
| నీళ్ళు వారి శత్రువులను ముంచివేసెను వారిలో ఒక్కడైనను మిగిలియుండలేదు అప్పుడు వారు ఆయన మాటలు నమ్మిరి ఆయన కీర్తి గానము చేసిరి ( 11-12) | శత్రువులు మిగల లేదు ఇక అంతా సమాధానమే దేవుని కృప వలన వారి జీవితంలో అంతా కీర్తనలే విశ్వాసం, కృతజ్ఞతా భావమే. ఇవి కృపా దినములు. శత్రువు మీదనే తప్పును ఆరోపిస్తారు. కానీ తమ వలననే అని అంగీకరించరు అదే సమస్య. |
| వారు ఆయన కార్యములను వెంటనే మరచి పోయిరి (13) | దేవుని కృపను మరచిపోవడమంటే మనం ఆయన మీద ఆధార పడటానికి ఇక పాత జీవితాన్ని మరచిపోవటమే. |
| అరణ్యంలో వారు బాహుగా ఆశించిరి(14) | మన ఇష్టానుసారమైన నిర్ణయాలు తీసుకుంటే మన నాశనానికి మనమే కారకులమవుతాము దేవుని మాటలను పెడచెవిని పెడితే మనం జీవితంలో వర్ధిల్లము |
| ఎడారిలో దేవుని శోధించిరి ( 14) | మన కష్టాలకు కారణం దేవుడేనని మనం భావిస్తాం. దేవునికి విధేయులమై జీవించడానికి ఇష్టపడము. కాని మన శోధనల నుండి విడిపించమని మాత్రం కోరుతాము |
| వారు కోరినది ఆయన వారికి ఇచ్చును అయినను వారు ప్రాణములకు ఆయన క్షీణత కలుగజేసెను ( 15) | చివరిగా మనము ఏది అడిగితే దేవుడు దానిని ఇచ్చును. పాపములనుండి విడుదల ఇచ్చును. |

కీర్తన 106 : 6-46 సారాంశం

కీర్తనలు 106లో కీర్తనాకారుడు ఇశ్రాయేలీయుల త్రోవతప్పిన స్థితిని మనముందుంచును. మన గతకాల పాప జీవితమును మరచినట్లైతే లోకస్థులవలె దోషలమును, భక్తిహీనులమౌదుము. చీకటిలోనుండి వెలుగునకు, మరణము నుండి జీవమునకు దేవుని కృప మనలను పిలుచునది. భయంకరమైన పాపము అనే చీకటిలో దేవుని కృప ఒక జ్యోతివలె ప్రకాశించుచున్నది.

## డి. దేవుని కృపా మహాత్మ్యమును ఆహ్వానించుట ( కీర్తన 106 : 47-48)

47. యెహోవా మా దేవా, మమ్ములను రక్షింపుము. మేము నీ పరిశుద్ధ నామమునకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించునట్లును నిన్ను స్తుతించుచు మేము అతిశయించినట్లును అన్య జనులలో నుండి మమ్మును పోగుచేయుము.

48. ఇశ్రాయేలీయులు దేవుడైన యెహోవా యుగములన్నిటను స్తుతినొందును గాక. ప్రజలందరు - ఆమెన్ అందురు గాక. యెహోవాను స్తుతించుడి.

కొంతమంది మన జీవితాలను నిరుత్సాహ పరుస్తారు. మనం కూడా దానిని నమ్మి దేవుని తీర్పులోనికి వెళ్తున్నాము. అయితే కీర్తనాకారుడు నీతిమంతుడు. మరణ పర్యంతము దేవుని కృప మనలను విడువదు అని అతడు గ్రహించాడు. దేవుడు మన మధ్యకు వచ్చి మనలను పాపములనుండి రక్షించెను. ఆయన మహా కృపవలన మనలను తీర్పులోనికి రానియకుండా కాపాడెను. మనలను రక్షింపబడాలనే ఆయన కోరుచున్నాడు. పాపము అనే చీకటినుండి మనలను వెలుగులోనికి నడిపించుచున్నాడు. రక్షణ కొరకు దేవుని సన్నిధిలో మనము వేడుదాము.

**ముగింపు :** ఆశ్చర్యకరుడైన దేవుని మనము కలిగియున్నాము. ఆయన ప్రజలముగా మార్చబడిన తరువాత ఆయనకు సన్నిహితముగా చేరాలి. కీర్తనాకారునివలె కృపచేత దర్శింపబడాలి. దేవుడు మంచివాడు గనుక ఆయన మెచ్చుకొనిన, ఇష్టపడిన మార్గాలను ఎంచుకోవాలి. (1) మన జీవితంలో మనకంటే ఎక్కువగా దేవుడు కలుగజేసుకొవడానికి అవకాశం ఇవ్వాలి. (2) లోకస్థులవలె దారితొలగితే తక్షణమే ప్రతిఫలం అనుభవిస్తాం. (3) మనముచేసే ప్రతి పనిలో దేవునికి మహిమ తెచ్చేవారిగా ఉండాలి.

# నూతన నిబంధనలో 'కృప' పై అధ్యయనము

లేఖనములో సర్వసాధారణముగా ' కృప ' అనే పదాన్ని ఉపయోగించబడింది. ఈ కృపను రెండు కోణాలలో చూడగలము.

1. నూతన నిబంధనలో 'కృప' అనే పదముపై అధ్యయనం ద్వారా (గ్రీకు)
2. పాత నిబంధన గ్రంథంలో 'కృప' అనే పదముపై అధ్యయనం ద్వారా (హిబ్రూ)

'కృప' అనే పదం నూనత నిబంధన గ్రంథంలో 122 సార్లు చూడగలము. నూతన నిబంధనా గ్రంథం గ్రీకు నుండి అనువాదం చేయబడినదని మనము ఎరుగుదుము. 'చారిస్' అనే గ్రీకు పదం నూతన నిబంధనలో 122 సార్లు వాడబడింది. ఈ పదమే 'కృప' కొన్ని సందర్భాలలో వందనము మరియు స్తోత్రము అని తర్జుమా చేయబడినది. ఉదా : చెప్పశక్యం కాని ఆయన వరమును గూర్చి దేవునికి "స్తోత్రము" ( 2 కొరింథీ 9 : 15). కృతజ్ఞతతో కూడిన సంతోషము దేవుని మంచితనముతో ముడివేయబడినది. నిత్యము ఉండినది. 'చారిస్' అనే పదానికి దగ్గర సంబంధం గల "చారా" అనగా సంతోషము. మనం సంతోషముతో నింపబడినపుడు సహజంగానే కృతజ్ఞతతో ప్రతిస్పందిస్తాము.

**కృపయొక్క మూలాధారము :** (1) తండ్రి అయిన దేవుడు (2) కుమారుడైన దేవుడు (3) పరిశుద్ధాత్మ దేవుడు సర్వ కృపలకు ఆధారము ( 1 పేతురు 5:10) ఆశ్చర్యకరమైన దేవుని కృప సమస్తమును విస్తారముగా జరిగించుకృప, విస్తరించుచున్న కృప, కృపా ఐశ్వర్యము, కృపా మహిమ, విస్తారమైన కృపా అనే వర్ణనలు దేవునికృప ఆవరించుటద్వారా లేక దేవుని కృపచే నింపబడుటద్వారా వచ్చును. యేసు కృప సత్యసంపర్ణుడిగా తనను బయలు పరచుకొనెను ( యోహాను 1: 14).

**కృపయొక్క ఆవశ్యకత :** దేవుడు "విశ్వాసములము"గా కృపననుగ్రహించుచున్నాడు. ( రోమా 4:16). రక్షింపబడుటలో విశ్వాసము ఒక భాగముగా భావిస్తాము. కానీ లేఖనాలు కృపచేత విశ్వాసము కలుగును. ( అపో 18:27) తెలియజేయుచున్నది. ప్రభువైన యేసు కృపచేత మనము రక్షణ పొందుదుము. (అపో 15 : 11). సువార్తను "దేవుని కృపా సువార్త " అని పిలువబడింది. (అపో 20:24). మనము కృపచేత నీతిమంతులముగా తీర్చబడుచున్నాము. (రోమా 3:24, తీతు 3:7). ఇవన్నీ మనల్ని మనము తగ్గించుకుని అతిశయపడక దేవుని కృపావరమే అని గ్రహించాలి. ( ఎఫెసీ 2 : 8,9) .

**కృపయొక్క జీవము :** మన జీవితాలను "కృపావాక్యము" దేవుని రూపములో మలచును. ( అపో 14 : 3, 20 : 32). మనము ఈ కృపలో ప్రవేశించి (రోమా 5 : 2) కృపమీకు తోడై యుండును గాక అని 11 సార్లు వ్రాయబడింది. కృపా అనేది ఆశీర్వాదములో ఒక భాగంగా చూడగలము (1 తిమో 1:2, 2 పేతురు 1:2) మనము కృపకు లోనైన వారము. ( రోమా 6 : 14,15). కృప ద్వారా (గలతీ 1 : 15, రోమా 12:3). కృపచేత, కృపతో (కొలస్సీ 4 : 6). కృపలో (2 తిమోతి 2 :1), దైవ కృప అందరి యందు అధికముగా ఉండెను (అపో 4 : 33). యేసు




కృపా సత్యసంపూర్ణుడు అలాగు ఉండువారే ఆయన ప్రజలు ( యోహాను 1:14, అపో 6 : 8); దేవుని కృప చాలు (2 కొరింథీ 12 : 9). కృప నుండి తొలిగిపోయినారు ( గలతీ 5 : 4); కృప యందు నిలకడగా వుండవలెను ( అపో 13:43).

**కృపయొక్క పరిచర్య :** అపోస్తులు దేనియందు అతిశయపడలేదు. కానీ తమ పరిచర్య పట్ల దేవుడు చూపిన కృపను బట్టి అతిశయించాడు. ( రోమా 1 :5) తరువాత "నాకు అనుగ్రహింపబడిన కృప" అన్నాడు. (రోమా 12 : 3, గలతీ 2 : 9, ఎఫెసీ 3 : 8). పౌలు అనేకులకు పరిచర్య చేసిన తరువాత "మనకు అనుగ్రహింపబడిన దేవుని కృప" అన్నాడు (రోమా 12 : 16, 1 కొరింథీ 3 : 10, 2 తిమోతి 1 : 12). దేవుడు తన కృపను తన ప్రజలకు పంచిపెట్టెను వారు దేవుని కృపను అనేకులకు పంచారు.

# పాత నిబంధనలో 'కృప' పై అధ్యయనము

లేఖనాలను సహజంగా ఉపయోగింపబడిన 'కృప' ను ఈ అధ్యయనం ద్వారా సునాయాసముగా అర్థం చేసుకొన గలము. పాత నిబంధన గ్రంథంలో ఉన్న నిర్గమ 33 : 12-19 ద్వారా కృప యొక్క ఉపయోగాన్ని లోతుగా అర్థం చేసుకొనగలము. ( హెబ్రీ భాషలో హెన్, హనన్, హజీడ్, రెహెమ్ అనే పదాలు వాడబడ్డాయి) పాత నిబంధన గ్రంథంలో 'కృప' అనే పదం 122 సారు వాడబడింది. 'కృప', 'కరుణ', 'కనికరము' అనే పదాలు పంచ గ్రంథాలు (పాత నిబంధనలో మొదటి 5 కాండాలు) లో మరియు కీర్తనల గ్రంథంలో తరుచుగా వాడబడినవి. హెబ్రీ పదాలనుండి కృపా, కరుణ, కనికరము, దయ అనే భావలుగల కృపను కనుగొనగలము. హెబ్రీ నుండి గ్రీకు లోనికి అనువాదం చేసిన 70 మంది "దయగా" (ఎలోస్)గా అనువదించారు. దయ యొక్క అర్థం కృపగా వాడబడింది. అర్హత లేనివారికి అర్హతను, దయను, కనికరమును చూపే పదమే కృప. అనేక సందర్భాలలో దయ అనే పదానికి బదులు ' కృపా కనికరము' వాడబడింది.

కృపను అధ్యయనం చేయడంలో కొత్త నిబంధనకంటే పాత నిబంధన కష్టసాధ్యమైనది. మనము కృప మరియు కటాక్షము యొక్క ఉపయోగాలను అధ్యయనం చేసేటప్పుడు నిర్గమ కాండం 33 వ అధ్యాయంలో కృపకు బదులుగా ఉపయోగించిన అనేక హెబ్రీ పదాలపై దృష్టి కేంద్రీకరించాలి. ఇక్కడు 'కటాక్షం' అనే పదాన్ని గమనించగలము.

12. మోషే యెహోవాతో ఇట్లనెను - చూడుము - ఈ ప్రజలను తోడుకొనిపొమ్మని నాతో చెప్పుచున్నావు గాని నాతో ఎవరిని పంపెదవో నాకు తెలుపలేదు. నీవు - నేను నా పేరును బట్టి నిన్ను ఎరిగియున్నాననియు నా కటాక్షము నీకు కలిగినదనియు చెప్పితివి కదా!

13. కాబట్టి నీ కటాక్షము నా యెడల కలిగిన యెడల నీ కటాక్షము నా యెడల కలుగునట్లుగా దయచేసి నీ మార్గమును నాకు తెలుపుము. అప్పుడు నేను నిన్ను తెలుసుకుందును; చిత్తగించుము, ఈ జనము నీ ప్రజలే కదా అనెను!

14 అందుకు ఆయన - నా సన్నిధి నీకు తోడుగా వచ్చును. నేను నీకు విశ్రాంతి కలుగజేసెదననగా !

15. మోషే నీ సన్నిధి రానియెడల ఇక్కడ నుండి మమ్మును తోడుకొని పోకుము.

16. నా యెడలను నీ ప్రజల యెడలను నీకు కటాక్షము కలిగినదని దేనివలన తెలియబడును? నీవు మాతో వచ్చుట వలననే కదా? అట్లుమేము, అనగా నేనును నీ ప్రజలును భూమి మీదనున్న సమస్త ప్రజలలో నుండి ప్రత్యేకింపబడుదుమని ఆయనతో చెప్పెను.

17. కాగా యెహోవా - నీవు చెప్పిన మాట చొప్పున చేసెదను నీ మీద నాకు కటాక్షము కలిగినది, నీ పేరును బట్టి నిన్ను ఎరుగుదునని మోషేతో చెప్పగా

18. అతడు దయచేసి నీ మహిమను నాకు చూపుమనగా

19. ఆయన - నా మంచితనమంతయు నీ ఎదుట కనపరచెదను; యెహోవా అను నామమును నీ ఎదుట ప్రకటించెదను. నేను కరుణించువానిని కరుణించెదను, ఎవని యందు కనికరపడెదనో వాని యందు కనికరపడెదననెను. ( నిర్గమ 33 : 12 - 19).

"అతని యెదుట యెహోవా అతని దాటి వెళ్ళుచు - యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపా సత్యములు గల దేవుడైన యెహోవా".(నిర్గమ 34: 6).

### కృపా మరియు క్రియలు :


సంఘ సంస్కర్తల ద్వారా దేవుడు తన ప్రజలను రక్షిస్తున్నాడు అనే విషయం సూచన ప్రాయంగా తెలియబడెను. క్రియలకంటే ఇది దేవుని కృప మూలముగా జరిగెను. దేవుని నీతిని మానవుడు స్వశక్తితో పొందలేడు. దేవుని కృపా కార్యాలు ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా మానవులకు అనుగ్రహింపబడెను.

నిర్గమ కాండం 33 : 12లో మోషే " నా కటాక్షము నీకు కలిగినదని చెప్పితివి కదా". ఈ కటాక్షం ఎలా పొందాలో మనకు తెలియదు. మనం ఆలోచిస్తే మోషే ఈ కటాక్షం పొందటానికి ఏదో మంచిపని చేసాడు. నిజానికి ఐగుప్తు నుండి దేవుని ప్రజలను విడిపించడానికి ఎన్నో మంచి పనులు చేసాడు. కాని కొన్ని చెడ్డపనులుకూడా చేసాడు. (1) మోషే ఐగుప్తీయుని హతమార్చి కప్పిపెట్టాడు - ఇది అతని బలహీనతను సూచిస్తుంది. (2) 40 సంవత్సరాలు అరణ్యానికి పారిపోయాడు - ఇది అతని అపజయాన్ని సూచిస్తుంది. (3) మండుచున్న పొద అనుభవంలో దేవునికి అనేకమైన సాకులు చెప్పాడు. - ఈ ప్రత్యేకమైన సంఘటనలను బట్టి మోషే అర్హత పొందాడు అని మనం భావిస్తే అది పొరపాటే. ఇట్టి అపజయాలలో మనలను జయ జీవితమువైపు నడిపించేదే " కటాక్షం"

ఈ కటాక్షం (హెన్) అనే పదాన్నిబట్టి మోషే దేవునికి భయపడేవాడు అని తెలుసుకొనగలము. మనం గ్రహించ వలసిన విషయం ఏమంటే మోషే సహజంగా దేవునిపై ఆధారపడటమేకాక ప్రత్యేకంగా దేవుని ఉన్నతమైన కటాక్షాన్ని అర్థించేవాడు. ఆయన సహాయం చేయ శక్తిగలవాడు. దేవుడు కృపను అనుగ్రహింప నిశ్చయించెను. అందును బట్టి కృపలో గల కరుణ, కనికరములను కూడా స్వతంత్రించుకొనెను.

సారాంశం : మోషే సత్ క్రియల ద్వారా కటాక్షాన్ని పొందలేదు. మోషే భయభక్తుల బట్టి కాక ఉచితమైన తన కృపను అనుగ్రహించాడు

## కృప మరియు దైవ వాగ్దానము




మనము తరువాత వచనం అనగా నిర్గమ 33 : 13 గమనించినచో మోషే దేవుని వాక్యాన్ని గట్టిగా పట్టుకొనుట ద్వారా సంపూర్ణమైన కృపను మన జీవితంలో పొందుకున్నాడు. దేవుని సంతోషపరచుటకు మోషే చాలా కష్టాలను అనుభవించి, ఆయన కటాక్షం పొందాడు. కటాక్షాన్ని ధైర్యంగా అడిగే హక్కు మోషేకు లేకపోయినా "నా కటాక్షము నీకు కలిగినది" అని దేవుడు చెప్పెను.

13. "కాబట్టి నీ కటాక్షము నా యెడల కలిగినయెడల నీ కటాక్షము నా ఎడల కలిగినట్లుగా దయచేసి నీ మార్గమును నాకు తెలుపుము. అప్పుడు నేను నిన్ను తెలుసుకుందును. చిత్తగించుము. ఈ జనము నీ ప్రజలేగదా అనెను"

మనము మోషే యొక్క ప్రతిస్పందనను తెలుసుకోలేకపోవుచున్నాము. దీని కొరకే మోషే దేవుని మాటలు చేపట్టాడు. ఇది దేవుడే చెబితే అప్పుడు అది సత్యం. ఇది సత్యమైతే మోషే దేవుని నమ్మాలి. దీనిపైనే పనిచేయాలి. అతడి స్పందన దేవునిపై నమ్మకాన్ని కనపరస్తుంది. మూర్ఖత్వంతో కూడిన ధైర్యము తెలియకయే కృపను వెంబడించును. ఇది మనకు చెక్కు ఇచ్చినట్లు, మనం డబ్బు తీసుకుంటామా?

యేసు క్రీస్తు ద్వారా దేవుడు ఈ లోకానికి కృపను అనుగ్రహిస్తాడు. ఇదే నూతన నిబంధనలో ముఖ్యమైన అంశము. దేవుని యొక్క మహోన్నతమైన కృపను తీర్పుదినమునకు ముందుగానే అనేకులకు ఉత్సాహంగా అందించవలెను.

## కృప మరియు శక్తి

మోషే దేవుని అవగాహన చేసుకొనెను. క్రైస్తవులు దేవుని కృపయందు ఉంచే నమ్మిక ద్వారా వచ్చే శక్తి, విశ్వాసంల గూర్చి నిర్గమ 33 : 16-17 వరకు చూడగలము. దేవుని కటాక్షం లేకపోతే తాను ఒంటరివాడనని, ఏమి చేయలేనని మోషేకు తెలుసు. ఏది ఏమైన దేవుడు అతనికి తోడై ఉన్నాడని, దేవుని కటాక్షం అతనిపై ఉందని గ్రహించాడు. దేవుని కటాక్షం తమపైనే కాక ప్రజలందరి మీద ఉండాలని కోరుకున్నాడు.

15. మోషే - నీ సన్నిధి రాని ఎడల ఇక్కడనుండి మమ్మును తోడుకునిపోకుము.

16. నా ఎడలను నీ ప్రజల ఎడలను నీకు కటాక్షం కలిగినదని దేనివలన తెలియబడును? నీవు మాతో వచ్చుటవలననే గదా? అట్లు మేము, అనగా నేను నీ ప్రజలును భూమి మీదనున్న సమస్త ప్రజలలో నుండి ప్రత్యేకింపబడుదుమని ఆయనతో చెప్పెను.

17. కాగా యెహోవా - నీవు చెప్పిన మాట చొప్పున చేసెదను; నీమీద నాకు కటాక్షము కలిగినది, నీ పేరును బట్టి నిన్ను ఎరుగుదునని మోషేతో చెప్పగా

దేవుని యొక్క కటాక్షాన్ని మోషే మాత్రమేగాక తన ప్రజలు కూడా కలిగి యుండటానికి ఎంతో జాగరూకతతో ప్రయత్నించి సఫలత పొందాడు. ప్రజలను బట్టి కాదు గాని మోషను బట్టి ఆశీర్వదించడానికి దేవుడు ఇష్టపడ్డాడు.

## కృప మరియు దైవసంబంధి

దేవునియొక్క స్వంత వ్యక్తిని గూర్చి అధికారికముగా ఆఖరి వచనాలలో తెల్పబడుచున్నది. మనం సేవించే దేవుడు మనలను గూర్చి సంపూర్ణంగా ఆలోచించేవాడు. ఆయన మనకు ఏదో ఒక మేలు చేస్తాడు అనే నిరీక్షణ ఉంది.

18. అతడు - దయచేసి నీ మహిమను నాకు చూపుమనగా

19. ఆయన - నా మంచితనమంతయు నీ ఎదుట కనపరచెదను; యెహోవా అను నామమును నీ ఎదుట ప్రకటించెదను. నేను కరుణించువాని కరుణించెదను, ఎవని యందు కనికరపడెదనో వానియందు కనికరపడెదను. ( నిర్గమ 33 : 18,19)

మోషే ఒక్కడే దేవుని వెనుక పార్శ్వమును చూచెను. వ్యక్తిగత జాగ్రత్త; పరిశుద్ధత తోడు మరియు దేవుని ప్రత్యక్షతను గూర్చిన దశలలో మానవుడు సంసిద్ధమగుచున్నాడు. ఇందును బట్టి మనము పాపము చేతను అపరాధముల చేతన చచ్చినవారమై యుండగా (ఎఫెసీ 2:1) దేవుడు అట్టి ఆటంకాల నుండి మోషేను విడిపించెను. 'కటాక్షం'నకు ప్రతి పదార్థంగా 'కనికరం' వాడబడింది. ఎక్కడ దేవుడు సంతోషపరచబడతాడో, వారికి నీతిని బట్టి కటాక్షాన్ని అనుగ్రహిస్తాడు. దేవుని కటాక్షాన్ని పొందకుండా ఆయన మంచితనాన్ని, కనికరాన్ని పొందలేడు.

కాబట్టి విశ్వాసమూలమున మనము నీతి మంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందుము. మరియు ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృప యందు ప్రవేశముగల వారమై, అందులో నిలచియుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయపడుచున్నాము ( రోమా 5 : 12).

క్రీస్తు మన ఎడల కృపను కనపరచుచున్నాడని జ్ఞాపకం తెచ్చుకొనుము. దేవుడు అపరితమైన కృపను అనుగ్రహించును (ఎఫెసీ 1) ఈ లోకం సృష్టించబడక మునుపు జ్ఞానం ద్వారా ఆయన మనల్ని ఎన్నుకొనెను. మన యదార్థత బట్టి కాదుగాని ఆయన ఉచితమైన కృప వల్లనే. దేవుడు అగ్ని అయితే ఎవరూ ఆయనను ఎన్నుకొనరు. కానీ యేసు క్రీస్తు ద్వారా ఏర్పరచబడిన సంఘం నుండి కృప మరియు ప్రేమ వెలడిపరచెను.

# కృప: దేవుని మంచి యీవులను గూర్చిన అధ్యయనం

అలక్ష్యమైన మరియు అయోగ్యమైన మన జీవితాలలో అశీర్వాదంను అనుగ్రహించేదే దేవుని కృప. నిజంగా మనలను మనం అవగాహనచేసుకొనినట్లయితే దానికి తగిన తీర్పు దేవుడు ఇచ్చును అని గ్రహించగలము. మనము ఎంతైనా దేవునికి కృతజ్ఞులము. ఎందుకనగా మనలను తీర్పులోకి తేక, క్రీస్తులో సకల ఆశీర్వాదములతో మన జీవితాలను నింపెను. కృప ద్వారా అనుగ్రహించబడే మంచి ఈవులను మనం గమనిద్దాం.

మన అజ్ఞానం మరియు బలహీనతలను బట్టి దేవుడు తన కనికరం చొప్పున మంచి ఈవులను అనుగ్రహించను. ఉదా : - ఒక దరిద్రునికి మనం రూ. 100 /- ఇచ్చినచో ఆ సమయనికి కొంత ఆనందించినా అతని పరిస్థిలో సంపూర్ణ మార్పు రాదు. కానీ ఇక్కడ పూర్తిగా వ్యతిరేంగా జరుగును. మనం గమనించినచో దేవుడు ఒకసారి క్రుమ్మరించిన కృప మనలో అభివృద్ధి పొందును పరలోక నిత్యత్వంలో అంతమగుచున్నది.

ఎఫెసీ 2 : 1-3 మన అనర్హమైన స్థితినికనపరస్తుంది. పాపంలో పుట్టి పాపాన్ని ప్రేమించి, మరణించినవారము. ఇది దేవుని కృపలను ప్రదర్శించడానికి నల్లని తెరవలె, అగ్నిని చూడటానికి ఉపయోగించే అద్దంవలె ఉన్నది.

"మీ అపరాధంలచేతను పాపములచేతను మీరు చచ్చిన వారైయుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడా బ్రదికించెను. మీరు వాటిని చేయుచు, వాయు మండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇపుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, ఈ ప్రపంచ ధర్మం చొప్పున మునుపు నడుచుకొంటిరి. వారితో కలిసి మనమందరమును శరీరము యొక్కయు మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు. మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు కడమ వారివలెనే స్వభావ సిద్ధముగా దైవోగ్రతకు పాత్రులై యుంటిమి" (ఎఫీసీ 2 : 1-3)

- ❖ క్రీస్తుతో కూడా బ్రదికించెను (5)
- ❖ ఆయనతో కూడా లేపి (7)
- ❖ పరలోకమందు క్రీస్తుతో కూర్చండబెట్టెను (7)
- ❖ కృపామహదైశ్వర్యంను కనపరచునిమిత్తము (6)

ఎఫెసీ పత్రిక మొదటి రెండ అధ్యయాలలో అనేక పర్యాయాలు కృపను గూర్చి ప్రస్తావించి, దేవుని మహిమను గూర్చి జ్ఞప్తికి తెస్తూ, ఆయన కృపద్వారానే మనం రక్షింపబడినామని తెలియపరుస్తుంది. దేవుడు కృప నుండి దిగజారే పరిస్థితికి తీసుకువెళ్లడు కానీ దేవుని ప్రజలపై విస్తారమైన కృపను క్రుమ్మరిస్తాడు. ఆయనకు కీర్తి కలుగవలెనని (ఎఫెసీ 1:11,14) దేవనికి ఒక రాజ్యంగా ( ప్రకటన 1:6) ఆదాముతో కూడా తీర్పు తీర్చియున్నాడు ( 1 కొరింథీ 6 : 2-3) ఇదే రీతిగా ఆయన ఆత్మీయ వరాలను తన ప్రజలకు పంచి ఇచ్చెను.

## దేవుని కృప పొందుకున్న వారి జీవిత విధానం (ఎఫెసీ 4 : 1-6)

పౌలు దైవాశీర్వాదంలను గూర్చిన అనర్హతలను మాట్లాడుతూ, దేవునికృపను జ్ఞాపకం చేసుకొనుమని ఆజ్ఞాపిస్తూ, ప్రేరేపించుట గమనించగలం. ఎఫెసీ 4వ అధ్యాయంలో మనము పిలవబడిన యోగ్యమైన పిలుపులో నడుచుకొనాలి. ఇది నిజముగా కృపాసహితమైన పిలుపు. దేవుని కృప యొక్క అనుభవాలను, అర్హతలను 4 :2లో గమనించగలం. దేవుని నియమాలను గూర్చి ఎక్కువగా మాట్లాడేవారు దేవుని కృపే అందుకు కారణం అనే విషయాన్ని అశ్రద్ధ చేస్తారు.

- ❖ వినయము మరియు అణుకువ
- ❖ సాత్వికము
- ❖ సహనము
- ❖ దీర్ఘశాంతము

ఈఐక్యతను కాపాడుకొనుటకు శ్రద్ధ కలిగిన వారై

**ఇతరులకు అనుగ్రహింపబడిన వరములు మాత్రమే గొప్ప వరములు కావుగాని దేవుని మహిమ పరచడానికి ఇతరుల దీవెన కొరకు మనం ఉపయోగపడితే అదే మనకు దేవుడిచ్చిన గొప్పవరం**

దేవుని కృప మనము కరుణ కలవారమై వుండాలని హెచ్చరిస్తుంది. దేవుని కృప పైన తెలపబడిన లక్షణాలకు ఆధారము.

## దేవుని ప్రత్యేకమైన కృప ( ఎఫెసీ 4 : 7-16)

మనలో ప్రతీవానికి క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణం చొప్పున కృప ఇయ్యబడెను (ఎఫెసీ 4 :7) రోమా 12, 1 కొరింథీ 12, 1 పేతురు 4 అధ్యాయాలలో ఆత్మవరంల గూర్చి వ్రాయబడింది.

దేవుని కృప నుండి మనం తప్పించుకోలేము. ఆయన ప్రేమ కృపలద్వారా మనము జీవించుచున్నాము. క్రీస్తు యేసు కొన్ని వరముల ద్వారా తన పరిచర్యను జరిగించెను. అపోస్తుడైన పౌలు దేవుడిచ్చిన కొన్ని వరాలను లేక పరిచర్యలను వివరించినాడు.

- ❖ అపోస్తలులుగాను
- ❖ ప్రవక్తలగాను
- ❖ సువార్తికులుగాను
- ❖ కాపరులుగాను మరియు ఉపదేశికులుగాను

ఈపరిచర్యల ముఖ్య ఉద్దేశ్యం:- ఈ పరిచర్యలు లేక కార్యంలు దేవుని శరీరంగా కట్టబడి సరిగా పనిచేయుటకు ఉపయోగపడును. మనకు అవసరత గలిగియున్నప్పుడు సహకరిస్తూ ఇతరులతో కలిసి పనిచేస్తాము. దేవుడు మనలో ఉన్న ఈర్ష్యను తీసివేసి ఇతరులకు అనుగ్రహించిన వరముల కంటే మనలో దాగియున్న వరాలను అభివృద్ధి పరచుకొనుట నేర్చుకోవాలి.

ఇతరులకు అనుగ్రహించబడిన వరములు మాత్రమే గొప్ప వరములు కావు గానీ దేవుని మహిమ పరచుట, ఇతరుల రక్షణ, దీవెన కొరకు నీవు ఉపయోగపడితే అదే మనకు దేవుడిచ్చిన దీవెన. దేవుడు తన మంచితనాన్ని దాచుకునేవాడు కాదు.

మనము దరిద్రులముగా ఉండాలని దేవుడు కోరుటలేదుగానీ ఐశ్వర్యవంతులుగా చేయాలని కోరుచున్నాడు. దేవుని కృపను సరియైన కోణంలో అవగాహన చేసుకొనినపుడు మన క్రైస్తవ జీవితంలో గొప్ప మార్పు కలుగుతుంది.

# వెల్లడి పరిచే కృప

దేవుడు సృజించిన ప్రతి వస్తువును మంచిది. కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొనిన యెడల ఏదియు నిషేధింపతగినది కాదు. ఏలయనగా అది దేవుని వాక్యము వలనను ప్రార్థనవలనను పవిత్రపరచబడుచున్నది. ( 1 తిమోతి 4 : 4-5)

**వెల్లడిపరిచే దేవుని కృపలో ఉండే తడబాటు ( 1 తిమోతి 4 : 4-5)**

ఈ వచనాలు ప్రజలను ఎక్కువగా అయోమయానికి గురిచేస్తాయి. మొదటిగా దేనినైనా ఎందుకు తృణీకరించాలి అనేది. రెండవదిగా ఏదైనా ఎందుకు పవిత్రపరచుబడుచున్నది అనేది. ఆహారంగానీ మరి ఏ వస్తువైనా ప్రార్థన ద్వారా, వాక్యం ద్వారా పరిశుద్ధ పరచబడుతుందా? మనం ప్రార్థించునపుడు దేవుడు ఆహారాన్ని దీవిస్తాడా? దేవుని వాక్యము మరియు ప్రార్థన అద్భుతం ఎలా చేస్తుంది అన్నది అర్థం కాదుగాని అద్భుతాలను మాత్రం మనం నమ్ముతాము.

**కృపకు మూలము :** మనము సాధారణంగా ఆహారం గూర్చి దేవుని జ్ఞాపకం చేసుకొనినపుడు ఆయన సమస్తము మేలు చేయునని గుర్తించుదుము. మనుష్యుడు పొలము దున్ని, విత్తనంలను విత్తి శ్రమ పడతాడు. కానీ ఫలింపజేయువాడు దేవుడే. మనకు అనుదిన ఆహారంను అనుగ్రహించుచున్న దేవునికి కృతజ్ఞత కలిగి ఉండాలి. దేవుడు సమస్తంను మంచిగానే సృజించాడు. ఆయన చేసిన సమస్తాన్ని బట్టి ఆయనకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించాలి. అనేక మార్లు అవసరానికి మించి దేవుడు అనుగ్రహించును.

**మానవుని యొక్క ఎడబాటు :** అనేకసార్లు మనం ఎక్కడైతే ఆగుతామో అదే మన ప్రారంభమగును. దేవని కృతజ్ఞతాపూర్వకమైన సంతోషం నుండి తొలగిపోవుచున్నాము. మానవులు, జంతువులు వేరుగా సృజించబడ్డాయి అని గ్రహించాలి. జంతువులకు మనస్సాక్షి, దాని గూర్చి అవి జాగ్రత్తపడవు. మానవులను ప్రత్యేకంగా దేవునితో, తోటివారితో సంభాషించగలవారిగా, హావభావలను వ్యక్తపరిచేవారిగా సృజించాడు. జంతువులకు దొరికినవి తినడం మాత్రమే తెలుసు. కానీ వాటిని దేవుడు ఎలా అనుగ్రహించాడు, అనే విషయం తెలియదు. మానవుని విషయంలో పూర్తి వ్యత్యాసం ఉంది. తన జీవితాలను సృజించి, పోషించి, నడిపిస్తూ, ఆదరిస్తున్న దేవునిపై ఆధారపడ్డాను అని గ్రహించును.

**జంతువులలో పోలిక :** మనం భుజించునపుడు, సంతోషం అనుభవించునపుడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించక జంతువుల కంటే హీనముగా మారిపోతున్నాము. సమస్తంను అనుగ్రహించిన దేవుని మరచిపోవుచున్నాము. మన బలాన్ని సామర్థ్యాన్ని బట్టి అనేకసార్లు కృతజ్ఞత చెల్లించుట మరచిపోవుచున్నాము. మన కృతజ్ఞత లేని హృదయాలను బట్టి దేవునికి కోపం రేపుచున్నాము.

"మరియు వారు దేవుని ఎరిగియు ఆయనను దేవునిగా మహిమ పరచలేదు, కృతజ్ఞతాస్తుతులు చెల్లింపను లేదు గాని తమ వాదముల యందు వ్యర్థులైరి" ( రోమా 1 : 21)

**దేవుని వాక్యం వలన, ప్రార్థనవలన పవిత్ర పరచబడుట:** దేవునికి కృతజ్ఞత చెల్లించకుండా మనము పవిత్రము కాలేము. దేవుడు సృజించినవాటిని వాక్యము, ప్రార్థనల వల్ల ఏ విధంగా పవిత్రపరచబడతాయి?

**దేవుని వాక్యము :** దేవుని వాక్యం ద్వారా ఆయన మంచితనంను గూర్చిన నిత్యసత్యాలను కనుగొనగలం. మనకు అనుగ్రహింపబడిన ప్రేమను గుర్తించగలం రోమా 1:2 లో దేవుని కృతజ్ఞతాస్తుతులు చెల్లించని వారిగా మానవులను చూడగలము. యేసుక్రీస్తు ద్వారా మన జీవితాలను ప్రత్యేకమైన కాపుదలలో ఆయనపై ఆధారపడునట్లుగా మలచును. దేవుని వాక్యం లేకపోతే ఈ విషయలు మనకు తెలియవు.

**దేవుని వాక్యం ద్వారా నీ సమయాన్ని, ఆహారాన్ని, నీ సంతోషాన్ని ఎలా పవిత్రపరచుకొనగలవు ?**

- దేవుని వాక్యం ద్వారా నీ ప్రవర్తన సరిచూచుకొనవలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే నీతి మంతునిగా దేవునికి ప్రీతికరమైన జీవితం జీవించగలము.
- దేవుడు దేవుడే, మనము మానవులను. మనము దేవునిపైనే ఆధారపడాలి. మనకు అనుగ్రహింపబడిన ప్రశస్తమైన సత్యాలను దేవుడు వాక్యం గుర్తు చేస్తుంది.
- మంచి చెడులను అవగాహన చేసుకునేవారిగా, దేవునిని అర్థం చేసుకునేవారిగా మానవులను సృజించాడు. దేవుడు మన ఆత్మలను సంతోషంతో తృప్తిపరిచేవాడు. మనలను జంతువుల వలేకాక దేవునితో సంబంధం కలవారిగా సృజించాడు.

ప్రార్థన :

- దేవుడు అనుగ్రహించిన ప్రతీ ఈవిని గూర్చి మానవుడు గుర్తించక కృతజ్ఞత చెల్లించుట లేదు.
- దేవుని మంచితనమును ఎరుగక నామకార్థమైన స్తుతులు చెల్లించుచున్నాడు.
- దేవుడు అనుగ్రహించిన ప్రతీ మంచి ఈవులను గూర్చి మానవులు గుర్తిస్తారు కానీ కృతజ్ఞత చెల్లించరు.
- దేవుడు చేసిన ప్రతీ కార్యమును మానవులు గుర్తించి, అందును బట్టి దేవుని సన్నిధిలో ప్రార్థన ద్వారా కృతజ్ఞత తెలియజేస్తారు.
- నాశనమే వారి అంతము, వారి కడుపే వారి దేవుడు; వారు తాము సిగ్గుపడవలసిన సంగతులు యందు అతిశయపడుచున్నారు, భూసంబంధమైన వాటి యందే మనస్సు నుంచుచున్నారు " (ఫిలిప్పీ 3:19)

కృతఘ్నత మానవులను జంతువులుగా మారుస్తుంది. మంచికి ఆదారభూతమైన దేవునికి కృతజ్ఞతా పూర్వకంగా ప్రతిస్పందించాలి. దేవునికి కృతజ్ఞత చెల్లించుటకు ప్రార్థన అనేది ఒక గొప్ప అవకాశం.


# కృప మరియు సంతోషము

**ఉపోద్ఘాతము :**

దేవుని కృపలో ఆయన అనుగ్రహించు సంతోషం కూడా ఒక భాగమే. ఆయనతో సంబంధాన్ని కలిగియుండటానికి, ఆయనలో సంతోషించడానికి దేవుడు ఈ లోకంలో సంతోషమును ఉంచెను. సంతోషాన్ని అనుభవించడానికి దేవుడు మనకు అవయవములను ఇచ్చెను. మనం సంతోషంలో వృద్ధి చెందడానికి మనలను సృజించెను.

## ఎ. సంతోషంను వెదకుట [ ప్రసంగి 2 : 1-11]

ఒక వ్యక్తి సంతోషం ద్వారా జీవితంలో సంపూర్ణత పొందలేడు. దేవునికి కృతజ్ఞత చెల్లించుటలో మరియు సంతోషించుటలో అభివృద్ధి పొందుదురు. తమ సంతోషాన్ని లేక ఆనందాన్ని కాపాడుకోవడానికి కొంతమంది విడాకులు తీసుకుంటు, చదువులు అశ్రద్ధచేస్తూ, ప్రమాదకరమైన చేయునది. వారు ఫలితాన్ని వెంటనే పొందుదురు. వారు తమ జీవితాలు సరిగా ఉన్నాయని అనుకొందురు గానీ తమ భావోద్రేకములను అదుపుచేయలేకపోవుచున్నారు.




**అవసరంను బట్టి ఒకని జీవితంలో సంతోషం**

**అనుగ్రహించబడును. సంతోషంపై ఆధారపడి వర్ధిల్లును.**

"కానీ నిన్ను సంతోషం చేత శోధించి చూతును; - నీవు మేలు అనుభవించి చూడుమని నేను నా హృదయంతో చెప్పుకుంటిని; అయితే అదియు వ్యర్థ ప్రయత్నమాయెను. నవ్వుతో - నీవు వెర్రిదానివనియు, సంతోషముతో - నీ చేత కలుగునదేమియనియు నేనంటిని. నా మనస్సు ఇంకనూ జ్ఞానం అనుసరించుచుండగా ఆకాశం క్రింద తాము బ్రతుకుకాలమంతయు మనుష్యులు ఏమి చేసి మేలు అనుభవింతురో చూడవలెనని తలచి, నా దేహమును ద్రాక్ష రసంచేత సంతోషపరచుకొందుననియు, మతిహీనతయొక్క సంగతి అంతయు గ్రహింతుననియు నా మనస్సులో నేను యోచన చేసుకొంటిని. నేను గొప్పపనులు చేయబూనుకొంటిని, నా కొరకు ఇండ్లు కట్టించుకొంటిని, ద్రాక్ష తోటలు నాటించుకొంటిని. నా కొరకు తోటలను శృంగార వనములను, వేయించుకొని వాటిలో సకల విధములైన ఫల వృక్షములను నాటించితిని. వృక్షముల మారుమళ్లకు నీరు పారుటకై నేను చెరువులు త్రవ్వించుకొంటిని. పని వారిని పనికత్తెలను సంపాదించుకొంటిని; నా యింట పుట్టిన దాసులు నాకుండిరి. యేరుషలేమునందు నాకు ముందుండినవారుకంటే ఎక్కువగా పశులమందలను గొర్రె, మేకల మందలను బహువిస్తారముగా సంపాదించుకుంటిని. నా కొరకు నేను వెండి బంగారములను, రాజులు సంపాదించిన సంపదలను, ఆయా దేశములలో దొరుకు సంపత్తును కూర్చుకొంటిని; నేను గాయకులను, గాయకురాళ్లను మనుష్యులిచ్ఛయించు సంపదలను సంపాదించుకొని బహుమంది ఉపపత్నులను ఉంచుకొంటిని. నాకు ముందు యేరూషలేమునందున్న వారికంటెను నేను ఘనుడనై అభివృద్ధి నొందితిని; నా జ్ఞానము నన్ను విడిచిపోలేదు.. నా కన్నులు ఆశించినవాటిలో దేనిని అవి చూడకుండా నేను అభ్యంతరం చేయలేదు. మరియు నా హృదయం నా పనులన్నింటినిబట్టి సంతోషింపక సంతోషకరమైనదేదియూ అనుభవించకుండా నేను నా హృదయమును నిర్బంధింపలేదు. ఇదే నా పనులన్నిటివలన నాకు దొరికిన భాగ్యం. అప్పుడు నేను చేసిన పనులు అన్నియు, వాటి కొరకై నేను పడిన ప్రయాస అంతయు నేను నిదానించి వివేచింపగా అవి అన్నియు వ్యర్థమైనవిగాను, ఒకడు గాలికి ప్రయాస పడినట్లుగాను అగుపడెను. సూర్యునిక్రింద లాభకరమైనదేదియు లేనట్లు నాకు కనపడెను. (ప్రసంగి 2 :1)

## బి. భయంతో కూడిన సంతోషం [1 తిమోతి 4 : 1-6]

అనేక మంది సంతోషాన్ని అనుభవించడానికి ఇష్టపడరు. వారు సంతోషాన్ని అనుభవించకపోవడానికి అనేక కారణాలు ఉంటాయి 1 తిమోతి 4 వ అధ్యాయంలో అపోస్తులులు దేవుడు సృజించిన వాటియందు సంతోషించకూడదు అని చెప్పినవారిని గూర్చి ప్రస్తావించాడు. ఇట్టిరకమైన బోధలు దేవునితో మనకున్న సంబంధమును అభివృధి చెందకుండా చేస్తుంది. ఈ క్రింది భాగములో అట్టి వారి బేధములను చూడగలము.

# దేవుని కృపచే నియమింపబడినవారి సాక్ష్యములు

## దేవుని కృప ఎలా నిన్ను కనికరించింది?

క్రైస్తవుడిని అయిన తరువాత నా గత జీవితమును గూర్చి డంబములు చెప్పుట నాకు ఇష్టం లేదు. దేవుడు నాలో పశ్చాత్తాపాన్ని కలుగజేసినంతవరకు పాపమును గూర్చిన అవగాహన లేదుగాని నా తిరుగుబాటు స్వభావనికి ఖచ్చితమైన సాక్ష్యం, అబద్ధములు, దొంగతనములు, ద్వేషములు, కలహములు, కాముకత్వము మొదలైనవి ఇలా చెప్పుకుంటూపోతే అవి తరగవు. అటువంటి జీవితంనుండి దేవుడు నన్ను విడిపించును. ఆ పశ్చాత్తాపమును నన్ను దేవుడు ప్రేమను అవగాహన చేసుకునే స్థితికి తీసుకువచ్చింది.

నాపైన నాకే సరియైన నమ్మకం లేని స్థితి నాది. నేను పూర్తి అసంతృప్తిలో వాడకూడని భాషను వాడుతూ బ్రతికేవాడిని. ఎఫెసీ 1వ అధ్యాయంలోగల కృప మరియు సత్యముల గూర్చి ఆలోచించినపుడు దీనికి నేనే అనర్హుడను అనే బాధ అధికమాయెను, అయితే దేవుడు నా మంచిని చూచి ఎన్నుకొనలేదుకాని మంచిని చేస్తానని ఎన్నుకున్నాడు. దేవుని ప్రేమ నా జీవితానికి పునాదిగా మారింది. అది నన్ను అపజయాలలో కూడా దేవుని ప్రేమించేటట్లు చేసింది.

దేవుడు నాలో కార్యం జరిగించాలని ఆశించి నన్ను కోరుకున్నాడు, నా ఎడల వాంఛ కలిగియున్నాడు. నేను నా జీవితంలో ఆయన ప్రేమ చేత సంరక్షింపబడుచు, ఆయన కార్యములపై ఆధారపడుచు నాకు నేను దేవునితో మంచి సంబంధం కలిగి జీవించుచున్నాను. దేవుడు నాలాంటి నశించిపోవుచున్న పాపులను రక్షించగలడు. తప్పక అట్టివారి జీవితాలలో కార్యం జరిగిస్తాడు. యేసుక్రీస్తునందు దేవుడు విస్తారమైన కృపను చూపుచు నా హృదయంలో విస్తారమైన కరుణను కుమ్మరించినాడు.

కృపను గూర్చిన ప్రత్యేకమైన జాగ్రత్తలు :

- ఎల్లప్పుడు దయ కలిగి ఉండుము. ప్రేమతో మరియు దయతో దండించుటే నాకు కఠినమైన పోరాటము.
- తప్పు జరిగినపుడు సాధ్యమైనంత త్వరగా క్షమాపణ కోరుకుంటాను.
- మూర్ఖపు క్రియలకు, మాటలకు దూరముగా ఉండుము.
- కక్షను సాధించాలని శోధించబడినపుడు నేను కృపను జ్ఞాపకమునకు తెచ్చుకుంటాను.
- దేవుని ఇష్టము లేనిది ఏదియూ చేయకుండునట్లు ప్రతీ దినము నాకు నేను ప్రార్థనలో జ్ఞాపకం చేసుకుంటాను. నేను సంపూర్తిగా ఆయన కృపపై ఆధారపడియున్నాను. ఆయన ప్రణాళికలో దేవుని కృపను ప్రార్థనలో వెంబడిస్తాను.
- ఇది కృపాయుగమని గుర్తుచేసుకొనుము. (రోమా 5 :21). కృపా మరియు కరుణ అనుగ్రహించబడిన సమయంలోనే విస్తారంగా దేవుని కృప శ్రమ పడుము.

### దేవుని కృపను గూర్చిన సంఘటన

దేవుడు తన కృపను గూర్చిన ఆయా సంఘటనల ద్వారా తన బిడ్డల జీవితాలలో పనిచేయును. కొన్ని దినముల క్రితము ఒక స్నేహితుడు రాత్రివేళ వచ్చి అతని జీవితంలో జరిగిన దేవుని కృపను గూర్చిన సంగతులను నాతో పంచుకున్నాడు. అవి నా హృదయాన్ని తాకాయి. మరియు నన్ను కదిలించివేశాయి. ఈ సంఘటనల వలన దేవుడు తన మంచితనమును బయలుపరచడమే కాకుండా తన బిడ్డలకొరకు గొప్ప కార్యములు చేయునని తెలియుచున్నది. ప్రస్తుతం అతడు ఎన్ని సమస్య వచ్చినా ఎదుర్కొనే శక్తికలవాడై భవిష్యత్తు విషయమై నిరీక్షణ కలవాడై ఉండును. దేవుని కృపా శక్తి మనము ఎన్నటికీ మరువకూడదు.

### అద్భుత కార్యము

పది సంవత్సరాల క్రితం అతడు చిల్డ్రన్ హోమ్ నుండి చిల్డ్రన్ మీటింగుకు పిల్లలనందరిని కారులో తీసుకుని వెళ్ళుతుండగా తుఫాను వల్ల కారు జారిపోయి రోడ్డుమీద చాలా దూరం వెళ్ళిపోయింది. కారులోనుండి 8 సం.ల అమ్మాయి బయటకు పడిపోయి 120 అడుగుల లోతున్న లోయలో ప్రేళ్ళాడుతూ కనిపించింది. ఆమె శరీరమంతా రక్తసిక్తమైంది. అయితే ఒకే ఒక్క గాయం వలననే రక్తం కారుతూ కనిపించింది. అయితే దేవుని మహా కృపవలన ఆమె క్షేమంగా బయట పడింది. మూడు రోజులు తరువాత చిన్నపాటి గాయాలతో ఆమె నాటకంలో పాల్గొంది. ఆ సంవత్సరం జరిగిన మరపురాని దేవుని అద్భుత కార్యం నన్ను ఆశ్చర్యంలో ముంచెత్తింది.